
RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | గురువారం 9, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :20 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00





## ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్... కేసీఆర్‌తో భేటీ

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు(బుధవారం) ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు సమాచారం.

2

# ట్రంప్ సంచలన నిర్ణయం..



ఇరాన్‌పై 2 వారాల పాటు దాడుల నిలిపివేత..

ఇరాన్ యుద్ధాన్ని రెండు వారాల పాటు నిలిపేసిన ట్రంప్

హార్మూజ్ జలసంధిని తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని వెల్లడి

పాకిస్థాన్ కోరడంతోనే ఈ ప్రతిపాదనకు అంగీకరించా



పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధానికి బ్రేకులు పడ్డాయి. హార్మూజ్ జల సంధిని మంగళశారంలోగా తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడుల చేస్తామంటూ హెచ్చరించిన ట్రంప్.. గడువు ముగియ డానికి రెండు గంటల ముందు కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ంతో మెత్తబడ్డ ట్రంప్.. 'హార్మూజ్ జలసంధి'ని తక్షణమే తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని మెలిక పెట్టారు.



## రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం..

హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదం లో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు.

2

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన

## గులాంగిరి చేస్తోంది: కవిత



దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఖుఃజట్‌ప్త్రుఃు) విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయప డుతున్నారని సెటైర్లు గుప్పించారు.

2

అసెంబ్లీ ఎన్నికల తర్వాత

## తెలంగాణపై ఫోకస్: ఎంపీ లక్ష్మణ్

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు.

2





## తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు గుడ్ న్యూస్.. భారీగా ప్రత్యేక రైళ్లు

విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయి. వారికి వేసవి సెలవులు ప్రకటించేశారు. దీంతో తల్లిదండ్రులతో కలిసి వారంతా ఊర్లకు ప్రయాణం అవుతున్నారు. అలాగే పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో రవాణా వాహనాలు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.

2

## తెలంగాణ భవన్ ముట్టడికి ఉద్యమకారుల జేఏసీ యత్నం.. ఉద్రిక్తత

హైదరాబాద్,

తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమ కారులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిం చారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకు కున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసు కుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను అక్కడికి తరలించారు పోలీసులు.పోలీసుల తీరుపై ఉద్యమకా రుల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ఆందోళన చేశారు. ఉద్యమకారుల ఆందో ళనతో తెలంగాణ భవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

2



## ఐపీఎస్‌లను బెదిరించి చీకటి జీవోలు తెచ్చారు.. కేసీఆర్‌పై ఎంపీ చామల ధ్వజం

## నామినేషన్ దాఖలు.. సీఎం మమత ఎమోషనల్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థిగా భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. అంతకుముందు, కాళీఘా ట్‌లోని తన నివాసం నుంచి అలీపూర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్ షో నిర్వహించారు. నామినేషన్ పత్రాలు సమర్పి ంచిన తర్వాత దీదీ.. భవానిపూర్ నియోజకవర్గంతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. "నేను ఇక్కడే, భవానిపూర్‌లోనే పుట్టి పెరిగాను. నా జీవితంలో ప్రతీదీ ఇక్కడి నుంచి మొదలైంది" అని మమత అన్నారు. భవానిపూర్ తోపాటు, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 294 స్థానాల్లోని తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె బావోద్వేగంతో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాల నుండి అనేక పేర్లను తొలగించారని, అందులో అవకతవకలు జరిగాయని బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. "ఓటర్ల జాబితాల నుంచి ఇన్ని పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటర్ల జాబితాలను ఎందుకు స్తంభింపజేశారో నాకు అర్థం కావడం లేదు. దీనిపై మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామం" అని బెనర్జీ అన్నారు.



# ట్రంప్ సంచలన నిర్ణయం..

## ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్.. . కేసీఆర్‌తో భేటీ



హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు(బుధవారం) ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేసీఆర్‌తో భేటీ అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.కాంగ్రెస్ సీనియర్ నేత, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీలో చేరికపై కూడా నేటితో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కేసీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డిని మాజీ మంత్రి కేటీఆర్ కలవనున్నారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి కేటీఆర్ స్వయంగా ఆహ్వానించనున్నట్లు సమాచారం. ఆపై కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా మాజీ మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈరోజు ఉదయమే ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ భేటీ అయి చర్చించారు.

### ఇరాన్‌పై 2 వారాల పాటు దాడుల నిలిపివేత..

### ఇరాన్ యుద్ధాన్ని రెండు వారాలపాటు నిలిపేసిన ట్రంప్

### హోర్ముజ్ జలసంధిని తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని వెల్లడి

### పాకిస్థాన్ కోరడంతోనే ఈ ప్రతిపాదనకు అంగీకరించా

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధానికి బ్రేకులు పడ్డాయి. హోర్మూజ్ జల సంధిని మంగళశారంలోగా తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడుల చేస్తామంటూ హెచ్చరించిన ట్రంప్.. గడువు ముగియ డానికి రెండు గంటల ముందు కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ంతో మెత్తబడ్డ ట్రంప్.. 'హోర్మూజ్ జలసంధి'ని తక్షణమే తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని మెలిక పెట్టారు. మరోవైపు ఇరాన్ కూడా ట్రంప్ ప్రతిపాదనకు అంగీకరించింది. అమెరికా, ఇరాన్ యుద్ధంలో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ఈ రాత్రికే మీ నాగరికతను రాతి యుగంలోకి నెట్టేస్తామని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో తన మనసు మార్చుకున్నారు. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపి వేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే ప్రపంచ చమురు రవాణాలో ఎంతో కీలకమైన హోర్మూజ్ జలసంధిని ఇరాన్ తక్షణం తెరిస్తేనే ఈ 'కాల్పుల విరమణ' అమల్లో ఉంటుందని ఆయన షరతును విధించారు. ట్రంప్ ప్రతిపాదన పట్ల ఇరాన్ కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో ప్రపంచ దేశాలన్నీ ఊపిరి పీల్చుకున్నాయి.



#### పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో వెనక్కి తగ్గిన ట్రంప్..!

పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌లతో జరిపిన చర్చల అనంతరం.. వారి అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌ను ధ్వంసం చేసేందుకు వెళ్తున్న బలగాలను ప్రస్తుతానికి నిలిపేస్తున్నాను. అయితే హోర్మూజ్ జలసంధి గుండా సురక్షితమైన రాకపోకలకు ఇరాన్ తక్షణమే అంగీకరించాలి ఇప్పటికే తాము నిర్దేశించుకున్న సైనిక లక్ష్యాలన్నింటినీ చేరుకున్నామని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి తమకు 10 పాయింట్ల ప్రతిపాదన అందిందని, అది చర్చలకు సరైన ప్రాతిపదికగా భావిస్తున్నామన్నారు. గతంలో ఇరు దేశాల మధ్య ఉన్న అనేక వివాదాస్పద అంశాలపై ఒక అంగీకారం కుదిరిందని.. ఈ రెండు వారాల విరామం ఆ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం..

### హైడ్రాకు మంద కృష్ణ మాదిగ వార్నింగ్

సంగారెడ్డి జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు.ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు గుడ్ న్యూస్.. భారీగా ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయి. వారికి వేసవి సెలవులు ప్రకటించేశారు. దీంతో తల్లిదండ్రులతో కలిసి వారంతా ఊర్లకు ప్రయాణం అవుతున్నారు. అలాగే పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో రవాణా వాహనాలు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. రైళ్లలో సైతం రెండు నెలల క్రితమే బర్త్‌లన్ని నిండిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాలు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదగా పలు ప్రత్యేక రైల్వే సర్వీసులను నడుపుతున్నట్లు ప్రకటించింది. అలాగే కొన్ని రైల్వే సర్వీసులను పొడిగించినట్లు వివరించింది. ఈ ప్రత్యేక రైళ్లతోపాటు పొడిగించిన రైల్వే సర్వీస్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

### ఏ ఏ మార్గాల్లో ఈ రైళ్లు నడుస్తాయంటే..?

చర్లపల్లి-తిరుచానూరు, తిరుపతి-అకోలా, కాచిగూడ-తిరుచానూరు, తిరుపతి- చర్లపల్లి, నాందేడ్-తిరుచానూరు, చర్లపల్లి-తిరుచానూరు, సికింద్రాబాద్-అనకాపల్లి, తిరుపతి-నరసాపూర్, నాందేడ్-ధర్మవరం, చర్లపల్లి-నరసాపూర్, కాకినాడ టౌన్- లింగంపల్లి,



లింగంపల్లి-కాకినాడ టౌన్, చర్లపల్లి-కాకినాడ టౌన్, జల్నా-తిరుచానూర్, చర్లపల్లి-అనకాపల్లి, సికింద్రాబాద్-అనకాపల్లి, కాకినాడ టౌన్- మైసూర్, చర్లపల్లి- భువనేశ్వర్ న్యూ, తిరుపతి-పందార్‌పూర్, హైదరాబాద్-బెళగావి మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతుంది.

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

హైదరాబాద్, (న్యూస్‌వార్ ప్రతినిధి

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఖుజఖ్ట్ఘు) విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

### కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..

రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు.

### ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తా..

ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## ఐఏఎస్‌లను బెదిరించి చీకటి జీవోలు తెచ్చారు.. కేసీఆర్‌పై ఎంపీ చామల ధ్వజం

హైదరాబాద్,

:కేసీఆర్ హయాంలోని పదేళ్లు తెలంగాణను దోచుకున్నారని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి (వీూ జష్ట్రుఘ్షుశ్రీ ఖఱఱతీఖఅ ఖబఘ్షుతీ =వ.ఎ.ఎ) ధ్వజమెత్తారు. ఎప్పటికీ బీఆర్ఎస్ ఓడిపోదని తమ మామ ముఖ్యమంత్రిగా ఉంటారని మాజీ మంత్రి హరీశ్‌రావు కలలు కన్నారని ఎద్దేవా చేశారు. రోజుకో ఎపిసోడ్‌తో తెలంగాణ ప్రజలను తప్పు దోవ పట్టించి బదనాం చేయాలని చూస్తున్నారని ఆగ్రహించారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014కు ముందు ఫ్రూట్ మార్కెట్ కోసం కోహెడలో 178 ఎకరాలు కాంగ్రెస్ ఇచ్చిందని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఫ్రూట్ మార్కెట్‌ను ఎందుకు డెవలప్ చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఐఏఎస్‌లను బెదిరించి రాత్రికి రాత్రి చీకటి జీవోలు తెచ్చారంటూ తీవ్ర ఆరోపణలు చేశారాయన.

### బీఆర్ఎస్ దరిద్ర పాలనపై ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

హరీశ్‌రావు కూడా ముఖ్యమంత్రి కావొచ్చని ఇది ప్రజల తీర్పుతోనేనని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2014, 2018లో మీరు ఇచ్చిన మేనిఫెస్టోను తన సోషల్ మీడియాలో రిలీజ్ చేద్దామని.. ఎంత మంది లైక్‌లు కొడతారో చూద్దామని అన్నారు. 70 శాతం హామీలను అమలు చేయని బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్‌ను బదనాం చేయాలని చూస్తోందని ఆగ్రహించారు. 2014లో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన పార్టీ మీది కాదా? అని నిలదీశారు. బీఆర్ఎస్ దరిద్ర పాలనపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్: ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు.బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు.తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హెట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## కాళేశ్వరం, దేవాదుల నిర్వహణపై హరీశ్ సీరియస్.. మంత్రి ఉత్తమ్‌కు లేఖ

హైదరాబాద్,

కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి హరీశ్ రావు( తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పంపులు, మోటార్లు పాడైపోయేలా కావాలనే ఇలాంటి కుట్ర జరుగుతోందని ఆరోపించారు.భారీ నీటి పారుదల మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవని, వాటిని ఇష్టానుసారం స్టార్ట్-స్టాప్ చేస్తే తీవ్ర నష్టం తప్పదన్నారు. ఇలా పదే పదే ఆపడం వల్ల వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్లు పాడైపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విధంగా మోటార్లను పాడు చేయడం ఉద్దేశపూర్వకంగా జరుగుతోందా? గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఈ కుట్ర జరుగుతోందా? ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు.చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. తక్షణమే మోటార్లను పదే



పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్‌కు అనుగుణంగా పంపులను నిరంతరాయంగా నడపాలని డిమాండ్ చేశారు. 'మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ఈ ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దు' అని హరీశ్ రావు లేఖలో హెచ్చరించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# ప్రశ్నించేతత్వానికి కేజ్రీవాల్ వ్యతిరేకమా?

ఆమ్‌ఆద్మీపార్టీ రాజ్యసభ ఉపనాయకుడు, యంగ్ డైనమిక్ లీడర్ రాఘవచద్దాను ఆఘమేఘాల మీద తొలగిస్తూ, ఆస్థానంలో పంజాబ్‌కు చెందిన మరో యంపి అశోక్ మిట్టల్‌ను నియమించారు. డిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. రాజ్యసభలో ఉప నాయకుడు ఎవరుండాలి అనేది ఆయన ఇష్టమే కావచ్చును. కానీ, ఆయన్ను తొలిగించిన సందర్భం, తొలిగిస్తూ రాఘవచద్దాకు రాజ్య సభలో మాట్లాడడానికి ప్రాదాన్యత ఇవ్వొద్దు అని రాసిన లేఖ! కేజ్రీవాల్‌ను ఇప్పటివరకు ఒక వ్యక్తిత్వం, అవినీతి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అన్నా లేబుల్ తనకు తానే తుడిచి వేసుకున్నాడు. ఏకవ్యక్తి కేంద్రక రాజకీయ వ్యవస్థ ప్రతినిధి అని తనకు తాను నిరూపించుకున్నారు. రాఘవచద్దాను ఆయన సంధించేబాణాలు, లేవనెత్తే ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పలేక రాజ్యసభ నుండి సస్పెండ్ చేస్తే, దాన్ని బలపరుస్తూ తాను బిజెపికి అసలుసిసలైన ప్రత్యామ్నాయం అని చెప్పుకునే కేజ్రీవాల్ తీసుకున్న నిర్ణయం బిజెపిని బేషరతుగా బలపరిచే దిశగా ఉంది, తప్ప మరోరకంగా కనిపించదు. ఆమ్‌ఆద్మీ పార్టీ యంపి రాఘవచద్దా ఇటీవల కాలంలో రాజ్యసభలో కార్పోరేట్ శక్తుల దోపిడీని కొత్తకోణంలో బయట పెట్టాడు. రీఛార్జి పేరుతో 28రోజల కాలపరిమితి నే నెలగా పేర్కొన్నారని రాజ్యసభలో ఎండగట్టారు. వందల కోట్ల రూపాయల రీచార్జ్ కుంభకోణం బయట పెట్టడమే కాక,చట్టసభల ప్రజాప్రతినిధులు నెలకుకేవలం300 రూపాయల రీచార్జ్ నెలకు అపరిమిత వాడకంకుసరిపోతుండగావాళ్ళకు పది వేల రూపాయలు ఫోన్ చార్జీల క్రింద చెల్లించడం ఎందుకు?ఇది ప్రజల సొమ్ము దుర్వినియోగం కాదా? అని ప్రశ్నించారు.ఇట్లాంటి సంచలనాత్మక విషయాలను ఆయన రాజ్యసభలో ప్రస్తావించడం ద్వారా దేశంలోని యువతలో విపరీతమైన క్రేజ్ వచ్చింది. మద్యతరగతివర్గంతమకు ఓప్రాతినిద్యం లభించింది అనిసంబరపడ్డారు.దీనితో చిర్రెత్తు కొచ్చిన కేజ్రీవాల్ ఆయన్ను రాజ్యసభ ఉపనాయకుడుగా తొలగించడంతో పాటు,ఆయనకు ప్రాదాన్యత ఇవ్వొద్దు అని రాయడం రాజ్యసభ చరిత్రలోనే సంచలనం కలిగించింది.బావ ప్రకటనా స్వేచ్చను ఒక పార్లమెంటు సభ్యుడు కు నిరాకరిస్తూ లేక రాయడం అంటే రాజ్యాంగంలోని 19(1)ఏను నిరాకరించడం కేజ్రీవాల్ లాంటి వ్యక్తి రాజకీయ చరిష్మాకు మచ్చననే చెప్పవచ్చును? వాస్తవంగా రాఘవచద్దా లేవనెత్తిన అంశాలు ఆయనతోపాటు ఆమ్‌ఆద్మీపార్టీ కికూడాకీర్తిప్రతిష్ట తెచ్చిపెట్టింది. .రాజ్యసభ ద్వారా రాఘవ చద్దా దేశవ్యాప్తంగా అభిమానం సంపాదించుకోవడం ఇష్టంలేదా?తాను కోల్పోయిన స్థానాన్ని రాఘవ చద్దాపూరించుకుంటున్నాడనే అంతర్గత ద్వేషమా? లేదా ప్రత్యామ్నాయ నాయకత్వం స్థానం భర్తీ చేస్తాడనే భయమా?ఏదైనా కావచ్చును.మొత్తం మీద రాఘవ చద్దా ప్రాదాన్యత తగ్గించడంజరిగింది,రేపు ఆయనను పార్టీ నుండి గెంటి వేయడం కూడా జరుగవచ్చును?ఏదిఎలా ఉన్నా మరోసారి అరవింద్ కేజ్రీవాల్ తన లోపలి మనిషి ని బయట పెట్టుకొని, ప్రశ్నించే స్వభావాన్ని చంపి వేశాడని దేశ యువత భావిస్తుంది.ఇలా ప్రశ్నించే స్వభావాలు గొంతు నులపడం ఒక్క రాఘవచెద్దాతో మొదలు కాలేదు.డిల్లీ ఎన్నికల ముందు మరో రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలైవాల్ ని పార్టీ నుండి సాగనంపారు. అంతకుముందుఆమ్‌ఆద్మీ పార్టీ పెట్టిన తొలినాళ్ళలో యోగేంద్ర యాదవ్,కిరణ్ బేడీ లాంటి ప్రశ్నించే మేదావులను పొమ్మనకుండానే పొగ పెట్టారు. ప్రత్యర్థులపై ప్రశ్నలు వర్షం కురిపించే కేజ్రీవాల్ విచిత్రంగా తమపార్టీ నేతలు ప్రశ్నలు,ఎదుగుదలను సహించలేక పోవడం అనేది ఆయనకు ఆకస్మికంగా వచ్చిన మార్పు కాదు.ఆయనలో దీర్ఘకాలికంగా ఉన్న జబ్బునే? అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా వచ్చిన క్రేజ్ ను వాడుకొని అధికారం లోకి వచ్చిన కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీపార్టీ ని ఓప్రజాస్వామ్య పార్టీగా మలచడం లో విఫలం అయ్యాడు. ఆమ్‌ఆద్మీపార్టీ కి ఒక రాజకీయ విధానంకానీ , నిర్మాణం కానీ లేదు.వ్యక్తిపూజను అధికారిక ఎజెండాగా చేసిన పార్టీలలో జాబితాలో ఆమ్‌ఆద్మీపార్టీ ఏనాడో చేరిపోయింది.అంతేకాదు ఆపార్టీకి ఏకైక ఏజెండా కేజ్రీవాల్ తప్ప ఒక నిర్దిష్ట రాజకీయ విధానం కానీ, సిద్దాంతం కానీ లేదు,కనీస ప్రజాస్వామ్య నిర్మాణం గానీ లేదు.ఆమ్‌ఆద్మీపార్టీలో సంస్థాగత సమావేశాలు, ఎన్నికలకు ఆవగింజంత చోటు గానీ,కార్యకర్తలు అభిప్రాయాలను గౌరవించడంఅనే అనవాయితీ లేదు.ఆన్లైన్ మిస్డ్ కాల్ సభ్యత్వం హడావిడి తప్ప పార్టీ యూనిట్లను ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక చేసింది లేదు.జాతీయకమిటీల నుండి స్థానిక కమిటీ వరకు అన్ని కేజ్రీవాల్ కనుసన్నల్లో కాగితం నియమకాలే తప్ప!ఏనాడు ఆపార్టీ కార్యకర్తలు అభిప్రాయాలకు వేదిక లేదు? రెండేళ్లకు ఒకమారు జాతీయ కౌన్సిల్ జరిపినా అందులోకూడాకేజ్రీవాల్ ప్రసంగం వినడం తప్ప చర్చలు,అభిప్రాయాలకు తావులేదు.ఒక ఆర్థిక, రాజకీయ ఎజెండా స్పష్టత కూడా ఇంతవరకు లేదు.జాతీయ ఆప్ జెండా విషయంలో అదే గందరగోళం నెలకొంది.మొదటతెల్లజెండా, తర్వాతపసుపు పచ్చజెండా, తర్వాత పచ్చజెండా క్రింద బులుగు రంగు.ఇక రాజకీయ పరమైన విధానాల్లో కూడా అంతే.ఒకవైపు భగత్ సింగ్, అంబేద్కర్ బొమ్మలు కుడి,ఎడమలో పెట్టు కుంటారు.మరోవైపు వంద రూపాయల నోటు మీద సరస్వతి, లక్ష్మీదేవి, వినాయకుడు బొమ్మలు ముద్రించాలని బిజెపిని డిమాండ్ చేస్తాడు. జైభజరంగ్ బలీ అంటాడు, అంతలోనే ఇంక్విలాబ్ జిందాబాద్ అంటాడు. అసలు ఈయన సెక్యలరిస్టా?మతవాదం గూడుకట్టుకున్న మరో రూపమా?స్పష్టత లేదు.అంతేకాదు. ఆయన రాజకీయ విదానాలు వివాదాస్పదమే! ఆమ్‌ఆద్మీపార్టీ ఎవరితో పొత్తులు లేకుండా.దేశవ్యాప్తంగా విస్తరిస్తాము అంటూనే, తనపై బిజెపి ప్రభుత్వం కేసులు పెడుతున్న సమయంలో ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయ్యాడు. ప్రాంతీయ పార్టీలకు మద్దతు కూడగట్టి ప్రధాని కావాలనే ఆలోచనతోనే చంద్రబాబు నాయుడు, కేసీఆర్,శివసేన, మమతా బెనర్జీ, తదితరులతో జట్టు కట్టే ప్రయత్నం చేశారు. చివరకు ఇండియా కూటమిలో చేరి పోటీ చేసినా కనీసం తాము అధికారం లో ఉన్న డిల్లీ లో ఒక్క స్థానం గెలవకపోగా పంజాబ్ లోకూడా చావుతప్పి కన్నులొట్టపోయి మూడు స్థానాల్లో మాత్రమే విజయం సాధించాడు.అటుతర్వాత ఆయన సొంత రాష్ట్రం హర్యానా లో జరిగిన ఎన్నికల్లో ఇండియా



కూటమిలో ఉండి స్వతంత్రం గా పోటీ చేయడంవలన కాంగ్రెస్ ఓటమికి నాంది పలికాడు.సొంతంగాడిపాజిట్లుదక్కలేదు?పర్యవసానంగా డిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అదేపాత్ర నిర్వర్తించడం తో పరాజయం పాలవ్వడమేకాక తానుకూడా శాసనసభ్యుడు గా కూడా గెలవలేక ఓడిపోయాడు.ఇవన్నీ కేజ్రీవాల్ స్వయం కృత రాజకీయ అపరాదాలే తప్ప ఆమ్‌ఆద్మీపార్టీ ఓటమి కాదు.ఒకవైపు బిజెపి కాంగ్రెస్ బిటీం అని,మరోవైపు కాంగ్రెస్, బిజెపి బీటీం అని ప్రచారం చేస్తుంటే,కాదు నాది స్వతంత్ర టీం అని చెప్పుకోలేని రాజకీయ సందిగ్ధ,అసంబద్ధ స్థితిలో ప్రస్తుతం కేజ్రీవాల్ ఉన్నారు.వచ్చిన అధికారం, అవకాశాలు జాతీయ స్థాయిలో నిలుపుకునే నిర్మాణం గానీ, ప్రజాస్వామ్య విధానం కానీ ఆయనలో కనిపించదు.అనుభవం నుండి నేర్చుకున్నది లేదు.

# సిఎస్‌కెకు ఏమయ్యింది?

## నాయకత్వ సమస్యతో సతమతం వరుసగా మూడు మ్యాచ్‌లు ఓటమిపై ఆందోళన

**చెన్నై,**

ఐపిఎల్ మ్యాచ్‌లో అతి పేలవ ప్రదర్శనలో చెన్నై సూపర్‌కింగ్ సిఎస్‌కే ముందున్నది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ధోనీ అందులో ఉన్నంత సేపు ఊపులో ఉన్న సిఎస్‌కె ఇప్పుడు అత్యంత పేలవ ప్రదర్శన ఇస్తోంది. సొంత మైదానం చిదంబరం స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ అంటే.. పసుపు జెర్సీలతో కళకళలాడుతుంది. అలాంటి చెన్నై సూపర్‌కింగ్స్ ఈ సీజన్‌లో ఆడి 3మ్యాచుల్లోనూ ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ ఓటములు కెప్టెన్సీ లోపం కారణంగా వస్తున్నాయా..? ఫినిషింగ్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ, బ్రెవీస్ జట్టుకు అందుబాటులో లేకపోవడమో.. ఇలా జరుగుతున్నాయా.. అనేది సగటు ప్రతి చెన్నై అభిమానిని కలచివేస్తోంది. ధోనీ కెప్టెన్సీ త్యాగం చేసిన తర్వాత రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఆ జట్టు ఆడిన 22మ్యాచుల్లో ఏకంగా 14 మ్యాచుల్లో ఓటమిపాలైంది. ఒకప్పుడు చెన్నై సూపర్‌తో మ్యాచ్ అంటే ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టేది. అంతటి గొప్ప రికార్డు చెన్నై సూపర్‌కింగ్స్ సొంతం. ఆ జట్టు అత్యధికంగా ఐదుసార్లు ఐపిఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2010, 2011, 2018, 2021, 2023లలో ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై.. ఆ తర్వాత సీజన్ 2024లో ఆడిన 14మ్యాచుల్లో 7మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. ఇక 2025 సీజన్‌లో అయితే.. 14మ్యాచుల్లో 4మ్యాచుల్లో గెలిచి చిట్టచివరి స్థానంలో నిలిచింది. ఇక 2026సీజన్‌లో ఆడిన 3మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడింది. గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 8వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగి కేవలం 127పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ జట్టు కేవలం 12.1ఓవర్లలోనే ఛేదించింది. ఇక సొంతమైదానం చిదంబరం స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై 209 పరుగుల భారీస్కోర్‌ను కొట్టింది. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు మరో 8బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకొన్న గైక్వాడ్ నిర్ణయాన్ని బౌలర్లు సద్వినియోగం చేసుకోలేక పోయారు.. దీంతో ఆర్సీబీ 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 250పరుగుల భారీస్కోర్ చేసింది. ముఖ్యంగా టిమ్ డేవిడ్(70నాటౌట్; 25బంతుల్లో 3ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి చెన్నై బౌలర్లకు చుక్కలు



చూపించాడు. అనంతరం చెన్నై 19.4ఓవర్లలో 207పరుగులకే కుప్పకూలింది. ఆర్సీబీ చేతిలో 43పరుగుల తేడాతో ఓడిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఈ సీజన్‌లో వరుసగా ఇది మూడో ఓటమి. దీంతో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ప్రధాన కారణంగా.. గైక్వాడ్ కెప్టెన్సీలో చెన్నై ఆడిన 22 మ్యాచుల్లో 14మ్యాచుల్లో ఓటమిపాలైంది. సీజన్ తొలి మ్యాచ్‌లకు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ, స్టార్ ఆల్‌రౌండర్ బ్రెవీస్ దూరమయ్యారు. ధోనీ గాయం కారణంగా, ఫిట్‌నెస్ కారణాలతో బ్రెవీస్ కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యారు. దీంతో కీపింగ్ బాధ్యతలను టీమిండియా టి20 స్టార్, వరల్డ్‌కప్ విజేత సంజూ శాంసన్ వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. పవర్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చెన్నై తదుపరి ఆడే మ్యాచ్‌లకు వీరిద్దరూ అందుబాటులో ఉంటారని సమాచారం. బ్రెవీస్, ధోనీ ఫిట్‌నెస్ సాధించారని వీరిద్దరూ తదుపరి మ్యాచ్‌కు చెన్నై జట్టులో ఎంట్రీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మధ్య ఓవర్లలో విధ్వంసకర బ్యాటింగ్‌తో విరుచుకుపడగల సత్తా బ్రెవీస్ సొంతం. ఇక ఆర్సీబీతో మ్యాచ్‌లో ఓటమి తర్వాత సీఎస్‌కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. 'తదుపరి మ్యాచ్‌వరకు అంతా సర్దుకుంటుందనే అనుకుంటున్నాం. తర్వాతి మ్యాచ్‌కు మాకు ఐదు రోజుల సమయం ఉంది. ఈ ఓటమి బాధించింది. అయితే, మా ప్రణాళికలకు అనుగుణంగా తదుపరి మ్యాచ్‌లో ముందడుగు వేయగలమనే నమ్మకం ఉంది' అని పేర్కొన్నాడు. చెన్నై తదుపరి మ్యాచ్ సొంత మైదానం చెపాక్ వేదికగా ఏప్రిల్ 11న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

# అన్నమయ్య జిల్లాలో విషాద ఘటన

### యువన్యాయవాది దారుణ హత్య

**అన్నమయ్య,**

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం పరిధిలోని కె.వి.పల్లి మండలంలో ఓ న్యాయవాది దారుణహత్యకు గురయ్యాడు. సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో న్యాయవాది తల్లిదండ్రులు కూడా గాయపడ్డారు. మంగళవారం న్యాయవాది తరపు కుటుంబ సభ్యుల కథనం మేరకు . వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు న్యాయస్థానంలో న్యాయవాదిగా పనిచేస్తున్న పూజారి ఎల్లయ్య (35) కె.వి పల్లి మండలం, తీతవగుంటపల్లి గ్రామ పంచాయతి, పాతవడ్డిపల్లిలో నివాసం ఉంటున్నారు. గుర్తుతెలియని దుండగులు సుమారు పదిమందికి పైగా న్యాయవాది ఇంటికి వచ్చి, తలుపులు పగలగొట్టి, లోనికి చొరబడ్డారు. ఆ శబ్దానికి నిద్ర మేల్కొన్న ఎల్లయ్య పై వారు రాళ్ళతో దాడి చేసి హతమార్చారు. అడ్డొచ్చిన అతని తల్లిదండ్రులు పూజారి వెంకటరమణ, రెడ్డమ్మలను కూడా గాయపరిచారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారని తెలిసింది. ఈ దాడికి పాత కక్షలే కారణం అయ్యుంటాయని గ్రామస్తులు కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు గ్రామంలో ఒకచోట ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరో చోటికి మార్చడంలో ఆ న్యాయవాది ప్రమేయం ఉందన్న అనుమానం కూడా కారణం అయ్యుండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి సమయంలో జరిగిన ఈ దాడితో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న కె.వి.పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, అక్కడి పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. న్యాయవాది హత్యకు పాల్పడిన వ్యక్తులెవరు, దాడి వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటన్న దానిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. రాత్రి వేళలో చోటు చేసుకున్న ఈ హత్యా సంఘటన గ్రామ ప్రజలను భయాందోళనకు గురిచేసింది. మృతుడికి భార్య శ్రీలేఖ, ఎనిమిదేళ్ల కుమార్తె, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ ఘటనా సమయంలో మృతుడి భార్య తన పుట్టింటికి వెళ్ళినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోలీసులు శవ పరీక్ష నిమిత్తం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం విషయం తెలుసుకున్న స్థానిక న్యాయవాదులు కూడా పట్టణ ప్రాంతీయ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు

### వెంటనే వారిని ఆదుకోవాలన్న మాజీమంత్రి వేముల

**నిజామాబాద్**

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. వరి, అరటి, మామిడి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు లేవని విమర్శించారు. వర్షాలకాలంలో సైతం పంట నష్టం జరిగినా, వివరాలు సేకరించినా ఇంతవరకూ ఒక్క రూపాయి కేటాయించలేదని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలకు నష్టం జరిగినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా పంట నష్టం జరిగినా, ఇప్పటి వరకు కలెక్టర్ గాని, సంబంధిత అధికారులు గాని స్పందించలేకపోయారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఇటీవల వడగండ్ల వానకు జిల్లాలోని సాలూరా, ధర్పల్లి, నిజామాబాద్ రూరల్, సిరికొండ, కామారెడ్డి జిల్లా బీర్కూర్ తదితర మండలాల్లో వరి, మక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కూరగాయలు దెబ్బతినగా, మామిడి కాయలు రాలిపోయాయి. సాలూరా మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న, ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడ్గు, దమ్మన్నపేట్, గోవింద్‌పల్లి, కేశారం, ధర్పల్లి, బెలియతండా, సిరికొండ మండలంలోని తాటిపల్లి, పెద్దవాల్గోట్, పందిమడుగు, కొండూర్, చీమన్‌పల్లీ, జినిగ్యాల తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట కండ్ల ముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఇందల్వాయి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డులో అడ్డంగా చెట్లు నేలకూలాయి. ధర్పల్లి, సిరికొండ మండలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని మాధవనగర్‌లో రామసాని కామయ్యకు చెందిన ఐదు గేదెలు విద్యు త్‌షా క్‌తో మృత్యువాత పడ్డాయి. ఈదురుగాలులకు ఓ చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడింది. దీంతో స్తంభం విరిగి విద్యుత్ తీగలు తెగి ఇంటి వద్ద కట్టేసి ఉంచిన ఐదు గేదెలపై పడడంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయి.

# పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

### అందుకే తనపై సిఐడి విచారణ

### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్,**

ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.


# ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

### కార్యాలయాల ముందు నిరసనలు

### ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స

**విశాఖపట్నం,**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వార్తా వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని



అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గువుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

# కాకతీయ ఓఎస్‌డిగా వెంకట్రామ్ రెడ్డి

**వరంగల్**

కాకతీయ విశ్వవిద్యాలయ ఆఫీసర్ అన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా, భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి నియమితులయ్యారు. ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి టీజీఎడ్‌సెట్ కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్



పోలీస్ భద్రత స్కీమ్ సిబ్బంది కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటీవల విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన ఎఎస్ఐ సత్యనారాయణ కుటుంబానికి పోలీస్ భద్రత స్కీమ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందన్నారు. సత్యనారాయణ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

# నల్లగొండ వి.టి కాలనిలో హిందూ సమ్మేళనం

**న్యూస్ వార్ నల్లగొండ:**

వెంకటేశ్వర కాలనీ పద్మావతి పార్కులో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించామని సమ్మేళన సమితి అధ్యక్షుడు.శ్రీ లకుమారపు శ్రీనివాస్ తెలియచేశారు, హిందూ సమ్మేళనానికి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని అన్నారు. పూజ్యశ్రీ నారాయణ స్వామీజీ విశిష్ట అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమమంలో మేడిపల్లి యాదవ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కులం ఉన్నప్పటికీ, మనమందరం హిందువులుగా సామాజిక సమరసతతో కలిసిమెలిసి ఉండాలని, మన దేవాలయాలకు, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మనమందరం కలిసికట్టుగా పోరాడాలని, మన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు. మహిళా వక్త శ్రీమతి కల్లెం స్వప్న మాట్లాడుతూ మన వేషధారణ, మన కుటుంబ విలువలు, మన సనాతన ధర్మం పట్ల మన పిల్లలకు అవగాహన












కల్పించాలని అన్నారు, ముఖ్య వక్త అప్పల ప్రసాద్ మాట్లాడుతూ గడప లోపల కులం గడప దాటి తే హిందువులుగా ఉండాలని, మనమంతా భారతీయులమని, మనపిల్లలకు చిన్నప్పటి నుండే కుటుంబ విలువలను నేర్పాలని, మాతృ భాషను నేర్పించాలని, ప్రేమ పేరుతోటి మన హిందూ అమ్మాయిలను అపహరించి తీసుకుపోతున్నారని, వాళ్లను తీసుకెళ్లి అమ్మేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. మన పిల్లలకు చదువు ఒక్కటే కాకుండా సంస్కృతి కూడా నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం, చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాట ప్రదర్శనల తరువాత అన్నప్రసాద వితరణతో ఈ కార్యక్రమం ముగిసింది

# ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి..- జిల్లా ఎస్పీ కె నరసింహ



: ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని జాతీయ రహదారి 65పై వల్లభాపురం శివారులోని ఎచర్ల ముముత్యాలమమ్మ గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరగడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన సామర్థ్యానికి మంచి ప్రయాణికుల రవాణా, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో అనేక ప్రజా అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనదారులు నియమ నిబంధనలను పాటించకపోవడం అతివేగంగా వాహనాలు నడుపుతూ, రోడ్లపై పరిస్థితులను అంచనా వేయక, ముందు వెనక వాహనాలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రమాదం సంభవించడానికి గల కారణాలను నివేదిక తయారు చేయాలని రోడ్డు సంబంధిత లోపాలు ఉంటే సంబంధిత అధికారులకు నివేదించాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని తెలిపారు. ప్రయాణ సమయంలో వాహన అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు, డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలని రోడ్లపై ఉన్న ప్రమాదాలను, అడ్డంకులను గమనించాలని అన్నారు, సీటు బెల్టు పెట్టుకోవడం, నిదానంగా వాహనాలు నడపడం, ముందు వెనకాల ఉన్న వాహనాలను గమనిస్తుండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడి రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ప్రమాదం తీరుపై అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ఆయన వెంట డిఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్సై రత్నం, సిబ్బంది ఉన్నారు.

# అస్సోనిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**న్యూస్ వార్ చౌటుప్పల్ :**

అస్సోనిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం నాడు సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఏ.ఏ.పి.సి చైర్మన్ నక్క అరుణ, ప్రారంభించారు తదనంతరం. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శోభ వార్షిక నివేదికను సమర్పిస్తూ విద్యార్థులందరికీ గుణాత్మకమైన విద్యను అందిస్తూ ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల విద్యాపరమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుడు వై .అశోక్ కుమార్ ప్రభుత్వం ద్వార పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే కల్పిస్తున్న సౌకర్యాల గురించి గ్రామపంచాయతీ పాలకవర్గం , ఏ.ఏ.పి.సి చైర్మన్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గతంలో ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు సాంస్కృతిక కార్యక్రమంలో బాగంగా పాఠశాల విద్యార్థులు మన గ్రామంలోని బడి ఈడు కలిగిన పిల్లలంతా మన ఊరి బడిలోనే చదవాలనే నాటకం ద్వార ఈ పాఠశాలలోనే చదివి ఏ.ఈ.ఓ గా సెలెక్ట్ అయిన విద్యార్థి ఆదర్శంగా ఈ ప్రభుత్వ బడిలోనే చదివిన గొప్ప గొప్ప వ్యక్తుల గురించి వివరిస్తూ రూపొందించిన ప్రదర్శణ అందరిని ఆకట్టుకుంది. అలాగే ఎరుకల నాంచారి గా ఐదవ తరగతి విద్యార్థిని సాత్విక తన అభినయంతో అందరిని అలరించింది.




# నాగుల్ మీరా త్వరగా కొలుకోవాలి

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నాగుల్ మీరా త్వరగా కొలుకోవాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కెటి అన్నారం గ్రామంలో గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నాగులమీరాను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, సర్పంచ్ కురెళ్ళి శరభచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిదల ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, సీనియర్ నాయకులు వల్లమల్ల నారాయణ, కోడిదెల వెంకట్ రెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, వార్డు సభ్యులు ముస్కు ప్రశాంత్, కోడిదల శ్రీనివాస్ రెడ్డి, పెద్దామామ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,